06ATP27_06ATP27.qxd 22-09-2024 PM 10:41 Page 1



## ఘనంగా శ్రీరామ్ పుట్టిన రోజు వేడుకలు

**తాడిమర్రి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



శ్రీరామ్ పుట్టిన రోజు వేడుకలను జరుపుతున్న దృశ్యం

ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ పుట్టిన రోజు వేడుకలను తాడిమర్రి మండలంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడిమర్రి మెయిన్ బజారులో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై టిఎన్‌టియుసి జిల్లా ఉప అధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో 10 కెజిల కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అరటిపండ్లను పంపిణీ చేసి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామల నుంచి వచ్చిన పరిటాల అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కూచి రాము, మాజీ ఎంపిపి కొణెదెల రాజశేఖర్, తాడిమర్రి గణేష్, భాస్కర్‌గౌడ్, శివంపల్లి రంగయ్య, రవీంద్రారెడ్డి, మేడిమాకులపల్లి రామానాయుడు, రామ్మోహన్‌రెడ్డి, కొణెదెల సాయి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. బిసి సెల్ నాయకులు ఆత్మకూరు శ్రీనివాసులు రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కురుబ వీధిలో..**కురుబ వీధిలో జరిగిన పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల్లో ఆయన అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. టిడిపి నాయకురాలు రేణుక ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి కార్యకర్తలు బిజెపి గోపాల్‌రెడ్డి, దుర్గా, రామానాయుడు, రవీంద్రారెడ్డి, చంద్ర, మోహన్‌గౌడ్, బిజెపి నాయకులు పోతులయ్య తదితరులు పాల్గొని మిఠాయిలను పంపిణీ చేశారు.

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండలకేంద్రంలో ఆదివారం దివంగత పరిటాల రవి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడు ధర్మవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు స్థానిక బస్టాండ్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మధ్య ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా పరిటాల శ్రీరామ్ పేరుతో ఏర్పాటు చేసిన కేకును మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి కట్ చేశారు. తదుపరి కేకు, స్వీట్లను కార్యక్రమానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పరిటాల శ్రీరామ్ బాబు ఎంతగానో కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**రామగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పరిటాల సునీత

ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో శ్రీరామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ.. ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో పరిటాల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బత్తలపల్లి మండలంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించగా, మరికొన్ని చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ననసకోట ఎంజెపి బాలికల పాఠశాల విద్యార్థినులు సౌకర్యం కోసం దాతల సహకారంతో ఒక లక్ష రూపాయల విలువైన టీవి, గ్యాస్ స్టౌవ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా పాల్గొన్నారు. విద్యార్థుల సమక్షంలో శ్రీరామ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆ తర్వాత వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ధర్మవరం, రాప్తాడు రెండు నియోజకవర్గాల్లో కూటమి గెలుపులో శ్రీరామ్ కీలక పాత్ర వహించారన్నారు. ఆయన నాయకత్వంలో రెండు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

## అభిమానుల నడుమ శ్రీరాం జన్మదిన వేడుకలు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



పరిటాల శ్రీరాం జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేస్తున్న టిడిపి నాయకులు

ధర్మవరం టిడిపి నియోజకవరన ఇంచార్జ్, అధికార ప్రతినిధి పరిటాల శ్రీరాం జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు ఘణంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని వివిధ దేవాలయాలలో పరిటాల శ్రీరాం పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని ఆర్‌కే ఫంక్షన్ హాలులో 35కేజీల కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర వారసునిగా రాజకీయాలలోకి వచ్చి అనతికాలంలోనే ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, అధికార ప్రతినిధిగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందిస్తున్న పరిటాల శ్రీరాం పుట్టిన రోజు వేడుకలు ఈ వేళ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘణంగా జరుపుకోవడం మరచిపోలేనిదన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అంతేకాక రాబోయే రోజులలో పార్టీ సూచనల మేరకు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పరిటాల శ్రీరాం పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు టిడిపి నాయకులు గ్రామాలలో సేవాకార్యక్రమాలు చేపట్టారు. ముష్టూరు గ్రామంలో టిడిపి నాయకులు సూర్యప్రకాష్‌రావు నేతృత్వంలో ఇంటింటా మొక్కలు పంపిణి చేశారు. పరిటాల శ్రీరాం జన్మదినాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాలులో పరిటాల యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఆర్డీటి బడ్ల్‌బ్యాంక్ ఇంచార్జ్ కిషోర్ ఆధ్వర్యంలో సుమారు 200మంది యువకుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఆపద సమయంలో రక్తం అవసరమయిన వారికి ఈ రక్తం ఉపయోగకరంగా వుంటుందన్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలకు వచ్చిన వారికి విందు కార్యక్రమాన్ని ఏర్పాట చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, అమర్నాద్ చౌదరి, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు, నెట్టెం రమణ, జక్కంపూడి నాగభూషణ, గంటాపురం జట్టు, తాళ్లూరి సతీష్, సంగాల సూరి, రంగానాయుడు, అయ్యప్ప, బత్తల మనోజ్, ఐటిడిపి హరి తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సీను ఆధునీకరించి సాగు, తాగునీటిని అందిచండి

### -రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును విన్నవించిన సీపీఐ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



రాష్ట్ర జలవనరుల శాఖ మంత్ర నిమ్మల రామానాయుడుకు విన్నవిస్తున్న సీపీఐ నాయకులు

రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సీ కాలువను ఆధునీకరించి ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని, తాగునీటిని అందించాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సీపీఎం నాయకులు విన్నవించారు. మంత్రి ఆదివారం బెలుగుప్ప మండలం జీడిపల్లి జలాశయాన్ని సందర్శించగా ఆయన్ను కలిసిన సీపీఐ ఉరవకొండ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రామకృష్ణతో కూడిన నాయకుల బృందం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నుండి మనకు రావాల్సిన నికర జలాలు 32 టీఎంసీలు వాడుకునే విధంగా వరదలు వచ్చినప్పుడు వరద నీటిని కూడా అదనంగా వాడుకునే వీలుగా హెచ్‌ఎల్‌సీ కాలువను ఆధునీకరణ చేయాలన్నారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని, భైరవాని తిప్ప, పీఏబీఆర్, పేరూరు ప్రాజెక్టులకు సాగునీటిని సకాలంలో అందించాలని, పీఏబీఆర్ కుడి కాలువకు సాగునీరు వదలాలని తద్వారా పీఏబీఆర్ కింది 15,000 ఎకరాలు, భైరవానితిప్ప కుడి కాలువ కింద 4,500 ఎకరాలు, ఎడమ కాలువ కింద 8,000 ఎకరాలు, పేరూరు డ్యాం కింద 5,000 ఎకరాలకు నీటిని అందించాలన్నారు. తుంగభద్ర జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ మనకు రావాల్సినటువంటి 32 టీఎంసీల సాగునీరు మనం ఏ సంవత్సరమూ వాడుకోలేక పోతున్నామని ఇది పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. అందుకే తుంగభద్ర నుండి మన ఆంధ్ర వరకు కాలువ ఆధునీకరణ పనులు కర్నాటక ప్రభుత్వం చేసిందని దీంతో కర్నాటక సరిహద్దు వరకు సాగునీరు పుష్కలంగా అందుతోందన్నారు. ఆంధ్ర సరిహద్దు అయిన బొమ్మనహాల్ ప్రాంతం 105 కిలో మీటరు నుండి పీఏబీఆర్, ఎంపీఆర్ ప్రాజెక్టుల వరకు కాలువను ఆధునీకరించాల్సి ఉందన్నారు. కాలును ఆధునీకరించడం ద్వారానే మనకు రావాల్సి వాటా మేరకు నీటిని తెచ్చుకొని వాడుకోవడానికి వీలుంటుందన్నారు. ఇటీవల వరద ఉధృతికి తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొన్న క్రమంలో విశ్రాంత ఇంజనీర్ కన్నయ్యనాయుడుతో కూడిన ఇంజనీర్ల బృందం అహర్నిషలు శ్రమించి డ్యాంలో నీరు వృధా కాకుండా డ్యామ్‌కు స్టాప్ లాక్‌ను ఏర్పాటు చేసి దాదాపు 70 టీఎంసీల నీటిని కాపాడారన్నారు. ఇందులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు కృషి అభినందనీయమన్నారు. గేట్లు కొట్టుకుపోయే లాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కేంద్ర జల సంఘం సూచనల మేరకు డ్యాంలోని 33 గేట్లను మార్చాలని విన్నవించారు.

## వర్షం వస్తే అడుగుతీసి అడుగు వేయలేం..!

### -రాయంపల్లి జగనన్న లేఅవుట్‌లో దుస్థితి

**ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



కాలనీలోని ఒక రోడ్డు దుస్థితి

పట్టణంలోని రాయంపల్లి రోడ్డు లోగల జగనన్న లేఅవుట్‌లో వర్షం వస్తే అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. కాలనీలో వందలాది మందికి పట్టాలివ్వగా పదుల సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు జరుగ్గా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. కొత్తగా ఇళ్లను నిర్మించుకున్నవారు, ఇంటి నిర్మాణాలు కొనసాగిస్తున్న వారు కాలనీలో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కాలనీలో ఏ వీధిలోనూ కనీసం మట్టిరోడ్లు కూడా లేపోవడంతో వర్షం కురిసిందంటే చాలు వీధులన్నీ బురదమయంగా మారి అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితులు నెలకొంటున్నాయని కాలనీ ప్రజలు వాపోతున్నారు. తాము ఇదివరకు అనేకమార్లు రోడ్లు వేయాలని అధికారులకు విన్నవించి స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. అంతే కాకుండా కాలనీలోని నిర్మాణాలు ప్రారంభంకాని ఖాళీ ప్లాట్లలో విపరీతంగా ముళ్లచెట్లు పెరిగిపోవడంతో విషకీటకాలు ఆ ప్రాంతాలను ఆవాసంగా చేసుకొంటున్నాయని రాత్రిళ్లు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీయాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## డిప్యూటీ తహశీల్దార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు బదిలీ

**ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఉత్తర్వులు వెలువరించారు. మండల డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జి.హరిప్రసాద్ రాప్తాడు ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జుగా బదిలీకాగా, డిప్యూటీ తహశీల్దార్ (డీటీఆర్ఎస్) యం.నరేష్‌కుమార్ ఉరవకొండలోనే డిప్యూటీ తహశీల్దార్‌గా నియమితులయ్యారు. సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ యం.కంబక్క కళ్యాణదుర్గం సీఎస్‌డీటీగా బదిలీ అయ్యారు. ఆత్మకూరు డిప్యూటీ తహశీల్దార్‌గావున్న సి.వి.వర ప్రసాద్ ఉరవకొండ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్‌గా నియమితులయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఈడీటీగా పనిచేస్తున్న జి.మునీంద్రకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ఎం.బి.సాయిక్రిష్ణ వంశీ కణేకల్లు మండల సీనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. జూనియర్ అసిస్టెంట్ వి.నాగముని బెలుగుప్ప సీనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. గుత్తి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిసెంట్‌గా పనిచేస్తున్న పి.ఫక్రుల్లాను ఉరవకొండకు బదిలీ చేశారు.

## గుత్తిలో భారీ వర్షం నీటమునిగిన పంట పొలాలు

**గుత్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



నీట మునిగిన పంటను రైతు చూపుతున్న దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం సాయంత్రం నుండి రాత్రి వరకు కురిసిని భారీ వర్షం పొలాలను నీట్ట నిలువునా ముంచింది. 98.6 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది. పట్టణంలోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. ప్రధాన రహదారి జలమయం కాగా కాలనీలోని రహదారులు నీటి మడుగులను తలపించాయి. పంట పొలాల్లో నీరు చేరడంతో చేతికి వచ్చిన పంట నీటమునిగి ఆర్థికంగా రైతులకు నష్టం చేకూర్చింది. బేతాపల్లి గ్రామంలో నెల్లూరప్ప అనే రైతు చేతికివచ్చిన 4 ఎకారాల్లోని వేరుశనగ పంట నీట మునగడాన్ని చూపిస్తూ కన్నీటిపర్యంతమయ్యాడు. అదేవిధంగా పలు గ్రామాల్లోన పంట పొలాలు నీటమునిగాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మార్కెట్‌యార్డుచైర్మన్ పదవి కేటాయించండి

### - అనంతపురం పార్లమెంట్ కురుబసాధికారత జిల్లా అధ్యక్షులు కురుబ చంద్రశేఖర్

**గుంతకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



ఎంపి, ఎమ్మెల్యేకు బయోడేటా అందచేస్తున్న చంద్రశేఖర్

గుంతకల్లు మార్కెట్‌యార్డుచైర్మన్ పదవి తనకు కేటాయించాలని అనంతపురం పార్లమెంట్ కురుబసాధికారత జిల్లా అధ్యక్షులు కురుబ చంద్రశేఖర్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపి అంబికా లక్ష్మినారాయణకు విన్నవించారు. ఈ మేరకు తన బయోడేటాను అందచేశారు. ఆదివారం స్థానిక గుంతకల్లప్ప కళ్యాణమండపంలో కురుబ సంఘం ఆధ్వర్యంలో ఎంపి, ఎమ్మెల్యేలకు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ బయోడేటా ఇచ్చిన అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. గత 40 ఏళ్లుగా తమ కుటుంబం పార్టీకి సేవ చేసిందన్నారు. తన తండ్రి కీర్తిశేషులు కురుబ గోవిందప్ప 1983 నుండి పార్టీలో కొనసాగారన్నారు. తాను కూడా 2000 సంవత్సరం నుండి ఇప్పటి వరకు పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నారన్నారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగకుండా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. తన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చైర్మన్ పదవి తనకే ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా గత నాలుగు దఫాలుగా కురుబ సామాజిక వర్గానికి మార్కెట్‌యార్డుచైర్మన్ పదవి ఇవ్వలేదని ప్రస్తుతం టిడిపిలో వుంటూ పార్టీ కోసం పనిచేస్తున్న చంద్రశేఖర్‌కు చైర్మన్ పదవి ఇవ్వాలని కురుబ సంఘం పెద్దలు, ఎంపి, ఎమ్మెల్యేలకు సన్మానవేదికపై విన్నవించారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో బిజెపి నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ హైస్కూల్ పరిసరాలను బిజెపి నాయకులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, గుర్రం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులచే సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్, జేవి రమణ, ఆయూబ్‌ఖాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ కార్మికులు అనే అందమైన పేరు పెట్టి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా కార్మికులను వేదిస్తున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం స్వచ్ఛభారత్‌కార్మికులు కానీ వారి జీవితాలలో సేవ తప్ప వారి కుటుంబాలకు ఎ టువంటి సంతృప్తి లేదని మండి పడ్డారు. కావున ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని వేడుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఐ.లక్ష్మిదేవి అధ్యక్షురాలుగా, కె.నాగవేణి కార్యదర్శిగా, శ్రీలక్ష్మి కోశాధికారిగా, కమిటీ సభ్యులుగా తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాల ఆయాల సంఘం నాయకురాలు జయమ్మ, భాగ్యమ్మ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కె.శివరంలో వైద్యశిబిరం

**అమరాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కె.శివరం గ్రామంలో రంగస్వామి కుమార్తె అక్షయ (6) అనే బాలిక డెంగ్యూ లక్షణాలతో శనివారం బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం విదితమే. దీంతో గ్రామంలో హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అసిస్టెంట్ ఉమాపతి ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యశిబిరంలో జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా హిందూ మహాగణపతి శోభాయాత్ర

**అమరాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో శ్రీవరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిందూ మహాగణపతి 42వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం వినాయకుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వినాయకుని విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. ముందుగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం వేడుకల్లో కళాకారుల నృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మడకశిర సిఐ రాజకుమార్, ఎస్ఐ మునిప్రతాప్, ఎఎస్ఐ రామాంజినేయులు, హెడ్‌కానిస్టేబుళ్లు మధుసూదన్, రవి, తదితరులు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టీచర్ శ్రీనివాస్‌మూర్తి, హనుమంతరాయ, తిప్పేస్వామి, మంజునాథ్, వినాయక సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**కనగానపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



కేక్‌ను తినిపిస్తున్న మండల కన్వీనర్ యాతం పోతులయ్య

మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత-రవీంద్ర కుమారుడు ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజు వేడుకలు భాగంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, స్థానిక ఎంపిటిసి బిల్లే భాస్కర్, టిడిపి నాయకులు బిల్లే దామోదర్ పాతపాళ్యం రాజాకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి సమస్యను ఎదుర్కొంటున్నామన్న మహిళలు

### - ఐదురోజుల్లో పరిష్కరిస్తా ఎమ్మెల్యే రాజు

**అగళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



నీటి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యేను కోరుతున్న మహిళలు

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు భవనానికి భూమి పూజ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే రాజును అల్లికెర ఎస్సీ కాలనీ మహిళలు చాలా రోజులుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, రెండు కిలోమీటర్ల దాకా వెళ్లి నీటిని మోస్తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఐదు రోజుల్లో మీ గ్రామ నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాజు హామీ ఇవ్వడంతో మహిళలు వెనుతిరిగారు.

# సంవత్సరాలు గడిచిపోతోంది.. రక్త నిలువ కేంద్రం ప్రారంభించరా..?!

### - పరికరాలన్నీ వచ్చి రెండేళ్కు కావస్తున్నా పట్టించుకునే నాధుడే కరువు - రెగ్యూలర్ డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బందిని కేటాయించని దుస్థితి - మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించాలంటున్న ఉరవకొండ ప్రాంత ప్రజలు







ఉరవకొండలోని సీహెచ్‌సీలోని రక్త నిలువ కేంద్రం గదికి తాళంవేసివున్న దృశ్యం, రక్త నిలువ కేంద్రంలోని పరికరాల దృశ్యాలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అత్యాధునిక వసతులతో ఏర్పాటైన రక్త నిలువ కేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దాదాపు రెండేళ్ళ క్రితం ఇక్కడికి లక్షలాది రూపాయలు విలువచేసే పరికరాలు సరఫరాగా ఆసుపత్రి సెకెండ్‌ఫ్లోర్‌లో ప్రత్యేక గదిని కేటాయించి వాటిని భద్రపరిచారు. అయితే ఇప్పటి వరకు రక్త నిలువ కేంద్రాన్ని ప్రారంభించడానికి మాత్రం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది, రక్త నిలువ కేంద్రానికి ప్రత్యేకంగా డాక్టర్, టెక్నిషియన్, ల్యాబ్ టెక్నిషియన్‌ను నియమించాల్సి ఉండగా ఎలాంటి నియామకాలు చేపట్టకుండా జిల్లా అధికారులు గతంలో ఇక్కడ ఆసుపత్రికి చెందిన నియోనేటల్ బార్న్ యూనిట్ ఇంచార్జ్‌వైద్యుడిగా ఉన్నడాక్టర్ మహేష్‌కు రక్త నిలువ కేంద్రం నిర్వహణపై శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. కొత్తగా టెక్నీషియన్‌ను సైతం నియమించకుండా స్థానిక టెక్నీషియనే ఆ బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు. ఈక్రమంలో రక్త నిలువ కేంద్రం ఇంచార్జ్ వైద్యుడినే కణేకల్లు ఆసుపత్రికి డెప్యూటేషన్‌పై పంపడం ఆ తరువాత ఆయన రెగ్యూలర్ పోస్టు రావడంతో మరొక ఆసుపత్రికి వెళ్లిపోవడం జరిగిపోయింది. దీంతో అసలు ఇక్కడ రక్తనిలువకేంద్రం ఇప్పట్లో ప్రారంభిస్తారా లేక వదిలేస్తారా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు ఆసుపత్రిలో రక్త నిలువ కేంద్రం లేనికారణంగా అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాద బాధితులు, గర్భవతులు, ఇతరత్రా రోగులకు రక్తం ఎక్కించాల్సి వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో వారిని జిల్లా కేంద్రం అనంతపురం లేదా గుంతకల్లుకు తరలించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ సమస్యలు తొలగిపోయి అన్నిరకాల పరీక్షలు నిర్వహించిన రక్తాన్ని జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు నుండి ఇక్కడికి తెప్పించుకొని నిలువ చేసుకునే వీలు కలుగనుందని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఇప్పటి వరకు రక్త నిలువ కేంద్రం ప్రారంభించడంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టి కేంద్రీకరించాలని ఉరవకొండ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఒ

**అమరాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఒ

మండలకేంద్రమైన అమరాపురంలో ఆదివారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కర్, గ్రామ కార్యదర్శి సి.భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్న, తదితరులు పాల్గొన్నారు.

## మరమగ్గాల పర్యవేక్షణ అధికారిగా ఐజయ్య నియామకం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గానికి మరమగ్గాల పర్యవేక్షణ అధికారిగా ఐజయ్యను నియమిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ తిరుపతి డిప్యూటీ డైరెక్టర్ రాజారావు తెలిపారు. వీరు మాట్లాడుతూ.. మరమగ్గాలను నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ధర్మవరం ముఖ్య కేంద్రంగా ఐజయ్యను చేనేత జౌళిశాఖ మంత్రి సవిత ఆదేశాను ప్రకారం నియమించడం జరిగిందని తెలిపారు. వీరు నిరంతరం ధర్మవరం కేంద్రంగా మరమగ్గాలను తనిఖీ చేస్తారని తెలిపారు. పవర్‌లూమ్స్ సమస్యలు, పవర్‌లూమ్స్ రిజర్వేషన్ ఆక్ట్ యొక్క ఉల్లంఘన, వయలేషన్ గురించి ఐజయ్య సెల్ నెంబర్‌కు 7396034586కు సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని చేనేతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

05ATP22_05ATP22.qxd 22-09-2024 PM 11:59 Page 1



# పల్లె పిలుపుతో స్పందించిన తెలుగు తమ్ముళ్లు

## - వరద బాధితులకు రూ 5 లక్షలు విరాళం



ఎమ్మెల్యేకు నగదును అందచేస్తున్న నాయకులు



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పిలుపునివ్వడంతో తెలుగు తమ్ముళ్లు అనూహ్యంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా అలుపెరగకుండా వరదబాధితులకు కష్టాల్లో అండ ఉండి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టడం ఎంతో సాహసోపేతమని, సిఎం చంద్రబాబు స్ఫూరితో ప్రతి ఒక్కరు వరదబాధితుల కష్టాల్లో అండగా నిలవాలన్న మాజీ మంత్రి పల్లె పిలుపు మేరకు స ్పందించిన తెలుగు తమ్ముళ్లు వేరువేరుగా రూ 5 లక్షలు విరాళం అందించి వరదబాధితులకు ఆపన్న హస్తం అందిం చారు.

మండల పరిధిలోని కొండకమర్లకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ జాకీర్ అహ్మద్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, నాయకులు బాలక్రిష్ణారెడ్డి, గొర్ల శంకర, సంగాల శ్రీనివాసులు, జయచంద్రారెడ్డి, చంద్రా యుడు, ఇర్షాద్, డీలర్ గంగులప్ప, ఎమ్మార్వో గంగాద్రి, గండికోట భాస్కర్, జనసేన సతీష్ తదితరులు మూడు రోజుల పాటు గ్రామంలో విరాళాలు సేకరించి రూ 48 వేలు, డాక్టర్ జాకీర్ అహ్మద్ మరో 10116, పాణీస్వామి రూ 5116 మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే సింధూ రరెడ్డికి అందచేశారు. అదే విధంగా మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర రూ 25వేలు, తంగేడుకుంట శ్రీనివాసులు, శేఖర్లు రూ 50 వేలు, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలేనాయక్ రూ 25 వేలు, బోర్‌వెల్ రమణ 50 వేలు, మండల డీలర్స్ అసోషియేషన్ రూ లక్ష, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి రూ 10 వేలు, తుమ్మల మహబూబ్ బాష రూ 10 వేలు, జౌళి బాబా రూ 10 వేలు, బోడెద్దులపల్లి సోము రూ 10 వేలు, ఎస్టీసెల్ శ్రీనివాస్‌నాయక్ రూ 10వేలు, లాయర్ గౌతం రూ 10 వేలు, బోయపల్లి శివారెడ్డి రూ 10 వేలు, సున్నంపల్లి రంగారెడ్డి రూ 10 వేలు, బొడ్డు జయన్న రూ 10 వేలు, ఎద్దుల నరసింహారెడ్డి రూ 5 వేలు, మాజీ సర్పంచ్ రామాంజినాయక్ రూ 5 వేలు, సునీల్ రూ 5 వేలు, శ్రీరాములు క్రాసింగ్ రూ 5 వేలు, నరసింహనాయుడు తువ్వంకపల్లి రూ 5 వేలు, పొగాకు షబ్బీర్ సప్లయర్స్ రూ 5 వేలు, మాజీ కన్వీనర్ రాజారెడ్డి రూ 5 వేలు, పట్టా భాస్కర్ తిప్పే పల్లి రూ 5 వేలు, నిజాం రూ 5 వేలు, మద్దకవారిపల్లి బాలు రూ 5 వేలు, శ్రీనివాసులు (మిడ్‌డేమీల్స్) రూ 5 వేలు, కంచి సురేష్ రూ 5 వేలు, చంద్ర శేఖర్‌రెడ్డి మనం విలేఖరి రూ 5 వేలు, స్కూల్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు రూ 5 వేలు, ఎద్దుల శివారెడ్డి డబురువారిపల్లి రూ 5 వేలు, బాబాసా హెబ్‌పల్లి రామాంజి రూ 3 వేలు, గోవింద్ రెడ్డి రూ 2 వేలు, మస్తానమ్మ రూ 2 వేలు, అఖిలా రూ 2 వేలు, చందన రూ 2 వేలు అందించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు అభినందనలు తెలియచేశారు.

# డ్వామా పీడీగా ఎన్.సలీంభాష

## ఇన్‌చార్జ్ పీడీ విజయలక్ష్మి గుంతకల్లు డిఎల్‌డివోగా బదిలీ

## ఆ నలుగురు ఆశావహులను తీవ్ర నిరాశ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా డ్వామా పీడీగా ఎన్.సలీం భాషను నియామిస్తూ ప్రభుత్వం ఆదివారం జీవోను విడుదల చేసింది. గతంలో ఇక్కడ పనిచేస్తున్న పీడీ వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల మాతృశాఖకు బదిలీ అయ్యారు. దీంతో పీడీ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న పి.విజయలక్ష్మికి ఇన్‌ఛార్జ్ పీడీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ స్ధానంలోని కర్నూల్ జిల్లా డ్వామా కార్యాలయంలో అడిషనల్ పీడీగా పనిచేస్తున్న ఎన్.సలీం భాషను బదిలీ అయ్యారు. అదే విధంగా డ్వామా ఇన్‌చార్జ్ పీడీ, ఏవో పి.విజయలక్ష్మిని గుంతకల్లు డిఎల్‌డివోగా బదిలీ చేశారు. ఆ స్ధానంలోకి ఇంకా ఎవరిని నియామించలేదు. అలాగే డ్వామా తాడిపత్రి ఏపీడీగా పనిచేస్తున్న టి.వెంకటరత్నంను కడప డ్వామా ఈజీఎస్ ఏపీడీగా బదిలీ చేశారు. ఆయన స్ధానంలోకి ఇంకా ఎవరిని నియామించలేదు.

**.డీఆర్‌డీఏ పీడీ బదిలీ :** .అనంతపురం డీఆర్‌డీఏ పీడీగా పనిచేస్తున్న నరసింహారెడ్డి గత కొన్ని నెలలుగా సెలవులో ఉన్నారు. ఇన్‌ఛార్జ్ పీడీ (ఎఫ్ఏసీ)గా అనంతపురం డీఎల్‌డీవో సి.ఓబుళమ్మకు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఇన్‌చార్జ్ పీడీ కూడా కడప జిల్లాకు బదిలీ అయ్యారు. రెగ్యులర్ పీడీ నరసింహారెడ్డిని నంద్యాల జిల్లా డోన్ డిఎల్‌డివోగా ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే పీడీగా ఇంకా ఎవరిని నియామించలేదు.

**.పలువురు డిఎల్‌డివోలు బదిలీ:**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న పుట్టపర్తి డిఎల్‌డివోగా కడప జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న ఎం.ఎస్.మదుసూధన్‌రెడ్డి బదిలీపై వచ్చారు. అలాగే అనంతపురం జెడ్పీ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న కె.లలితాభాయిను అనంతపురం డిఎల్‌డివోగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న డిఎల్‌డివో సి.ఓబుళమ్మను కడప జిల్లా జెడ్పీ సీఈవోగా బదిలీ చేశారు. అలాగే కళ్యాణదుర్గం డిఎల్‌డివోగా గుంటూరు జిల్లా డ్వామా పీడీగా పనిచేస్తున్న శంకర్ బదిలీపై వచ్చారు. అలాగే కదిరి డిఎల్‌డివోగా పనిచేస్తున్న సూర్యనారాయణ నంద్యాల జిల్లా ఆత్మకూరు డిఎల్‌డివోగా బదిలీ అయ్యారు.




22న్యూటౌన్13: అనంతపురం డ్వామా జిల్లా కార్యాలయం

**ఆ నలుగురు ఆశావహులను తీవ్ర నిరాశ :**

అనంతపురం డ్వామా పీడీ పోస్టు కోసం అదే కార్యాలయంలో ఏపీడీగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎంపిడివో శైలాజ, డిటిడబ్ల్యూవో (డిఎల్‌డివో) రామాంజినేయులు, వ్యవసాయ శాఖ ఏడీ అల్తాఫ్ హుస్సేన్‌లు గత రెండు, మూడు నెలలుగా వారి సొంత విధులను నిర్లక్ష్యం చేసి మరీ పీడీ పోస్టు కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. ఆ ఎంపిడివో ఎలాగైనా పీడీ పోస్టు తనకే రావాలని బదిలీ జీవో వచ్చే రెండు రోజులు ముందు అంటే శనివారం సెలవు పెట్టి విజయవాడకు వెళ్ళడం జరిగిందని ఆ కార్యాలయంలోని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఆ నలుగురిలో ఎవరికో ఒకరికి ఖచ్చితంగా పీడీ పోస్టు ఇస్తారని జిల్లాలో కూడా తీవ్ర చర్చ జరిగింది. కానీ డ్వామా పీడీగా ఎన్.సలీం భాషను నియామిస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. దీంతో ఆ పోస్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన ఆ నలుగురు అధికారులు తీవ్ర నిరాశకు గురైయ్యారు.

# ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

ముదిగుబ్బ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, పట్టణాధ్యక్షులు మనోహర్, సీనియర్ నాయకులు రమేష్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జన్మదినం సందర్భంగా స్ధానిక బాలికల ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై దాదాపు 100 మంది రక్తదానం చేసి పరిటాల కుటుంబంపై వున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా పరిటాల శ్రీరామ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎంతో మంది కష్టనష్టాలకు తానున్నానంటూ వారికి భరోసా కల్పిస్తున్నారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవం తెచ్చేందుకు ఎంతో కష్టపడ్డారని అలాంటి శ్రీరామ్, పరిటాల కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోముల ప్రకాష్, తుమ్మలనాయుడు, వినోద్‌బాబు, చరణ్, అశ్వర్థరెడ్డి, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయిజిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులుగా పాలవల అనిల్‌కుమార్‌రెడ్డి

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



అనిల్‌కుమార్‌రెడ్డి

సత్యసాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులుగా కదిరి వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్‌పాలవల అనిల్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా యుపిఎస్సీ మాజీ నెంబర్, మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావే శంలో సత్యసాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని జిల్లాలోని పాఠశాల కరస్పాండెంట్లు ఏకగ్రీవంగా ఎ న్నుకున్నట్లు పాలవల పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికైన అనిల్‌కు మార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సభ్యత జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విధంగా అందించడంతోపాటు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు వసూలు చేసే విధంగా ప్రైవేటు పాఠశాల సమస్యలు పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామన్నారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అనిల్‌కుమార్‌రెడ్డికి ప్రైవేట్ పాఠవాల యాజమాన్యం పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తె లిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రమణ కోటలల్లో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా రమణ కోటలలో కేక్ కట్ దృశ్యం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్22ప్రభాతవార్త:

పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు అనంత రూరల్ మండలం కురుకుంట పంచాయితీ రమణ కోటలలో ఎంఆర్‌పిఎస్ రాయలసీమల అధ్యక్షులు యు.రమణ ఆధ్వర్యంలో టిడిపి,ఎంఆర్‌పిఎస్ నాయకులు,ఘనంగా నిర్వహించి అనంతరం వారు కేక్ కట్‌చేసి జేశారు.ఈ సందర్భంగా రమణ, టిడిపి నాయకులు మాట్లాడుతూ రూరల్ మండలం కురుకుంట పంచాయితీ రమణ కోటలల్లో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను టిడిపి,ఎంఆర్‌పిఎస్ నాయకులు,కాలనీ ప్రజలతో కలసి ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. పరిటాల శ్రీరామ్ నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవాణి నూతన ప్రతిష్ట ఆరాధన దేవలం తండా

తనకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవలం తాండ సమీపంలో ఆదివారం ఏసుప్రభు విశ్వవాణి ఆరాధన చర్చ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా చెన్నై నుండి పాస్టరున్ల ఇతర జిల్లాల నుండి పాస్టర్లు హాజరై విశ్వవాణి నూతన గృహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభును నమ్ముకున్న వారికి దేవుడు ప్రతనక్షంగా తోడు అవుతారని, ఏసుప్రభును నమ్ముకున్న వారు తిరిగి మర జన్మమెత్తి పుడతారని అన్నారు. అంతెకాకుండా ఈ చర్చి కట్టడానికి స్థలం ఇచ్చిన దాతలు నరసింహులు, రమణమ్మ, బాలు, రఘు, ఈ చర్చి కట్టడానికి ఎంతో శ్రమ తీసుకుని ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 300మంది పైగా భక్తులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవశ్యామ ఫ్యామిలి, వైస్ ఛైర్మెన్ మైనార్టీ డిపారిటిమెంట్ తమిళనాడు జిల్లా కాంగ్రెస్ కమిటి, ఆగుస్టైన్ యాండ్రిస్ ఫ్యామిలి, లజారస్ ఫ్యామిలి, ఇమానివల్ అబ్రహం, ఎన్.నాగేంద్రుడు, డి. సుమిత్ర పొవున్, బాలాజిప్రసాద్ బెహరా, కళ్యాణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలంలోని చెరువులకు నీటిని విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

పుట్లూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని సుబ్బరాయసాగర్‌తో పాటు అన్ని చెరువులకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని బ్రహ్మంగారి గుడి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్, మండల గౌరవాధ్యక్షులు బాలగుర్రయ్యలు మాట్లాడుతూ మండలంలోని సుబ్బరాయసాగర్‌తో పాటు పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి, పక్కనే వున్న బొప్పేపల్లి చెరువులకు సాగునీరు విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నికృష్ణుడు, చిన్నకుళ్లాయప్ప, గోపాలకృష్ణ, ఎ.నాగయ్య, టి.ఓబులయ్య, ఓబుల్‌రెడ్డి, అంకిరెడ్డి, నాగమునేంద్ర, ఆంజనేయులు, పెద్దనరసింహుడు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈకెవైసి చేయించుకోవాలి

యల్లనూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని రైతులు ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యల్లనూరులో 150 మంది రైతులు ఈకెవైసి చేయించుకోలేదన్నారు. సోమవారం ఆఖరి రోజు అని కావునా అందరూ తక్షణమే ఈకెవైసి చేయించుకోవాలన్నారు. లేనిపక్షంలో ఇన్సూరెన్స్ కానీ ఇన్‌ఫుట్ సబ్సిడీ గాని రావన్నారు. కావునా పెండింగ్‌లో వున్న రైతులు తప్పకుండా ఈకెవైసి చేయించుకోవాలని ఆయన తెలియచేశారు.

# మంత్రిని కలిసిన మండల టిడిపి నాయకులు



మంత్రిని కలిసిన మండల టిడిపి నాయకులు

పుట్లూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదలశాఖామంత్రి నిమ్మల రామానాయుడును పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బ ంగా మండల నాయకులు మాట్లాడుతూ గండికోట నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు నీరు ఇచ్చేలా శాశ్వత పరిష్కారం చూపి రైతులను ఆదుకోవాలని మంత్రిని కోరారు. అలాగే చాగల్లు రిజర్వాయర్ నుండి నీటిని చెరువులకు ఇవ్వాలని నాయకులు మంత్రిని కోరారు.

# యల్లనూరు పెద్దమ్మతల్లి దేవరపై సమావేశం



పెద్దమ్మతల్లి మూలవిరాట్టు



సమావేశమైన దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలో వెలసిన పెద్దమ్మతల్లి దేవర నిర్వహణకు సంబంధించి ఆదివారంగ్రామ పెద్దలు సమావేశమయ్యారు. ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 2025 జనవరి 18, 19తేదీల్లో పెద్దమ్మతల్లి దేవర నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో రెండుమార్లు దేవర చేయడం జరిగిందని ఇప్పుడు దేవర చేయక 9 సంవత్సరాలు అవుతోందని కావునా సారి దేవర చేయాలని గ్రామపెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, గంగాధర్, దొడ్లో సుబ్బరాయుడు, దొడ్లో రామాంజినేయులు, కమలాకర్‌రెడ్డి, సానే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు,ఇటుకలపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





ఆలమూరు,ఇటుకలపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు,ఇటుకలపల్లి గ్రామ పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి,సచివాలయ ఉద్యోగులతో కలసి నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ శశికళ, టిడిపి నాయకులుగోనుగుంట్ల సూర్యనారాయణ,బాలు, రాజు, మారుతీ,రాజశేఖర్, సచివాలయ ఉద్యోగులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చుతాం

## రాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ సూర్యనారాయణ,గ్రామ కన్వీనర్ మంజునాథ్.



రాచానపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్22 ప్రభాతవార్త:

ఎన్‌డిఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చాడం జరుగుతుందనిరాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ సూర్యనారాయణ,గ్రామ కన్వీనర్ మంజునాథ్, టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం వారు అధికారులతో కలసి నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి,సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి,పసల ఆదినారాయణ,పిల్డ్ అసిస్టెంట్ సతీష్‌కుమార్‌రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ నగర్‌లో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

## పరిటాల శ్రీరామ్ నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలి. టిడిపి నాయకులు.





పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్,సెప్టెంబర్22ప్రభాతవార్త:

ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల సందర్బంగా రూరల్‌మండలంలలో నిసర్పంచ్‌లు, మాజీసర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ ఎంపిటిసిలు,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,స్టోర్ డీలర్లు, టిడిపి నాయకులు,కార్యకర్తలు సిండికేట్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వారు కేక్ కట్ చేసి గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను రూరల్ పంచాయితీ లోని నాయకులతో పాటు సిండికేట్‌నగర్‌లో ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు.పరిటాల శ్రీరామ్ నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలలు తదితరులు పాల్గొన్నారు.

# తాటీచెర్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.



తాటీచెర్లలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం తాటీచెర్ల గ్రామ పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి,సచివాలయ ఉద్యోగులతో కలసి నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

